# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 165 పేజీలు - 8 శుక్రవారం 09 మే 2025


## ఇండియన్ ఆర్మీకి చిక్కిన పాకిస్థాన్ పైలట్!

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 08:** ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో దాడులకు దిగిన పాకిస్థాన్‌కు ఇండియన్ ఆర్మీ ధీటుగా బదులిస్తోంది. పాకిస్థాన్ ప్రయోగిం చిన ఎనిమిది డ్రోన్లు, మిస్సైల్స్‌ను కూల్చివేసింది. అలాగే పఠాన్‌కోట్ సెక్టార్‌లో పాకిస్థాన్‌కు చెందిన మూడు ఫైటర్ జెట్లను కూల్చివేసింది. వీటిలో ఎఫ్ 16, రెండు జేఎఫ్-17 యుద్ధ విమానాలు ఉన్నాయి. వీటిలో ఎఫ్ 16లో ఉన్న పాకిస్థాన్ పైలట్‌ను భారత సైన్యం అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే జలం ధర్‌లో పాక్ డ్రోన్లను భారత రక్షణ వ్యవస్థను సమర్థ వంతంగా అడ్డుకుంది.కాగా, పాకిస్థాన్ దాడులను భారత రక్షణ శాఖ అధికారికంగా ధ్రువీకరించింది. జమ్మూ, పఠాన్‌కోట్, ఉధమ్‌పూర్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ దాడులకు పాల్పడిందని వెల్లడించింది. డ్రోన్లు, మిస్సైల్‌తో ఈ దాడులకు తెగబడిందని చెప్పింది. మార్గదర్శకాల ప్రకారం ధీటుగా తిప్పికొడుతున్నామని స్పష్టం చేసింది.ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని స్పష్టం చేసింది. దేశ ప్రజల రక్షణ, సమగ్రతను కాపాడేందుకు పూర్తి సంసిద్ధతతో ఉన్నట్లు వెల్లడించింది.

# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు


- హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే
- చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
- హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సిఎం రేవంత్






**తొలి అక్షరం/హైదరాబాద్,మే8:** హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువు లను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపుని చ్చారు. చెరువులు కనుమరుగైతే మన మను గడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగ పడుతుందని తెలంగాణ


వివరాలు 2లో

- ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం
- అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్
- దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు

# ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 08:** ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి


వివరాలు 2లో


# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

- వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
- ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న నలుగురు మంత్రులు



**తొలి అక్షరం/ఖమ్మం,మే8:** ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు- ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు- ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని


వివరాలు 2లో




## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

- ఆర్మీకి మంత్రి ఉత్తమ్ అభినందనలు

**తొలి అక్షరం/సూర్యాపేట,మే8:** జమ్మూకశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులకు భారీత్ ప్రతీకారం తీర్చుకోవడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్థించారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి


వివరాలు 2లో


# నగరంలో హై అలర్ట్...



**తొలి అక్షరం/హైదరాబాద్,మే8:** ఈ నెల 10వ తేదీ నుంచి హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ప్రారంభ వేడుకలు నిర్వహించనున్న గచ్చిబౌలి స్టేడియంను ఆధీనం చేసుకున్న పోలీసులు అనువణువు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకో వడంతో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. పోటీలో పాల్గొనే అందగత్తెలు రాష్ట్రం లోని పలు ప్రాంతాలను సందర్శించనుం డడంతో ఆయా ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వీరు పర్యటించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డిజిపి జితేందర్ ఇప్పటికే ఆదేశించిన విషయం తెలిసిందే. హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు ఇప్పటికే పలుమార్లు పోలీసు అధికారులతో సమావేశం నిర్వహిం చారు. పోటీల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి చర్చించి, ఆదేశాలు జారీ చేశారు. పోటీలో పాల్గొనేందుకు 120 దేశాలకు చెందిన అందెగత్తెలు ఇప్పటికే నగరానికి వచ్చారు. వారికి స్టార్ హెూటళ్లలో బస ఏర్పాటు చేశారు, హెూటళ్ల వద్ద, వారు ప్రయాణించే మార్గాల్లో పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. ఎలాంటి సంఘటన జరిగినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పోలీసులు భారీగా భద్రతను ఏర్పాటు చేశారు.సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ గజారావు భూపాల్ పోటీలకు భారీ భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు.మిస్ వరల్డ్ పోటీలకు


వివరాలు 2లో




## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికం కాదు : వీసీ సజ్జనార్

**తొలి అక్షరం/హైదరాబాద్,మే8:** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళలు ఆధార్ కార్డు చూపిస్తే వారికి జీరో టికెట్ జారీ చేసి ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు. అయితే చాలా ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లు అప్డేట్ చేయించిన ఆధార్ చూపిస్తేనే జీరో టికెట్లు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో ఓ ప్రయాణికుడు


వివరాలు 2లో


## కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్: హరీశ్‌రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే8:** నీటిపారుదల శాఖలో ఏఈ, జేటీవోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితి దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వని చందంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఈ దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్నదని మండిపడ్డారు. పెండ్లి పేరుచెప్పి పదో తరగతి ఫలితాలు వాయిదా వేయడం, పూటకో కారణం చెబుతూ నియామక పత్రాలు అందజేయకుండా తిప్పి పంపడం ఈ ముఖ్య మంత్రికి, ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రచార ఆర్భాటాలు పక్కనబెట్టి ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు.'దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వని చందంగా ఉంది ఇరిగేషన్ శాఖలో 224 ఏఈ, 199 జేటీవోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితి. కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురాన్ని లేకుండా చేస్తున్నది దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వం. పది రోజుల్లో ఐదు సార్లు నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని వాయిదా వేసి, వారి జీవితాలతో ఆడుకోవడం శోచనీయం. కొండంత సంతోషం తో హైదరాబాద్‌కు రావడం,


వివరాలు 2లో


# జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా..?

- ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తారా
- పాక్ ఘాతుకాలపై మండిపడ్డ ఓవైసీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే8:** భారతదేశంపై జిహాద్ పేరిట హత్యలు చేయాలని పాకిస్తాన్ మద్దతుతో ఉన్న ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మరోసారి ఉగ్రవాదంపై ఘాటు వ్యాఖ్యలు చేసారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడికి బాధ్యత వహించిన లష్కరే తోయిబాకి అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహిం చాలని అన్నారు. ఇకపోతే, భారత వైమానిక దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఎయిర్÷-టస్ట్రైక్స్ నిర్వహించిన మరుసటి రోజు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అన్ని పార్టీల సమావేశంలో


వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)

చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్థవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. గురువారంకోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ- హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడంతో ర్యాలీ నిర్వహించాలని భారత సైన్యానికి సంఘీభావంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు.

## నగరంలో హైఅలర్ట్..

(మొదటి పేజీ తరువాయి)

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఈవెంట్ కొనసాగుతుందని అన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఇప్పటికే 80శాతానికి పైగా అతిథులు, పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారికి కేటాయించిన హెూటళ్ల వద్ద కూడా భారీగా భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అతిథులు స్టే చేసే పరిసరాలను రెడ్ జోన్, గ్రీన్ జోన్‌గా ప్రకటించామని, వాటికి అనుగుణంగా సెక్యూరిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. అను మతి లేకుండా ఎవరికి లోపలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో చాలా ప్రదేశాలను అతిథులు సందర్శి స్తారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం ఎలాంటి ట్రాఫిక్ డైవర్షన్‌లు ఉండవని అన్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిని తీసుకెళ్తామని చెప్పారు. సిఎం , గవర్నర్, మంత్రులు, వీవీఐపీ, వీఐపీలకు ప్రోటోకాల్ ఉంటుం దని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి కూడా ఫోర్స్‌ను తెప్పించా మని అన్నారు. 31వ తేదీన మిస్ వరల్డ్ ఫైనల్ ఉండనుందని, దానికి అనుగుణంగా భద్రత చర్యలు తీసుకున్నామని తెలిపారు.

### కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

నిరాశతో వెనుతిరిగి పోవడం విద్యార్థుల వంతు అవుతు న్నది. పెళ్ళి పేరు చెప్పి, పదో తరగతి ఫలితాలు వాయిదా వేయ డం, పూటకో కారణం చెబుతూ, నియామక పత్రాలు అంద జేయకుండా తిప్పి పంపడం ఈ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అలవాటుగా మారింది. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ ప్రచార ఆర్భాటం పక్కన బెట్టి, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థు లకు వెంటనే నియమక పత్రాలు అందించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌లో ప్రతిభ చాటి, ఏఈ, జేటీవోలుగా నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు.'

## అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక

### - 109 దేశాల నుంచి కంటెస్టెన్‌ల రాక

**తొలి అక్షరం/హైదరాబాద్,మే8:** ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదికగా మారింది. 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్ ఈనెల 10 నుండి 31 వరకు జరగనుంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు 109 దేశాల నుండి కంటెస్టెంట్స్ నగరానికి చేరుకున్నారు. అయితే, ఇతర దేశాల నుండి మరికొంతమంది పోటీదారులు ఇంకా వచ్చే అవకాశముంది. శుక్రవారం లోగా మొత్తం అభ్యర్థులు నగరానికి చేరుకోనున్నారు. ఇక భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతో పాటు- , అథెన్నా క్రాస్బీ (అమెరికా), ఎమ్మా మోరిసన్ (కెనడా), వాలేరియా కాన్యావో (వెనిజులా) వంటి ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అమెరికా, దక్షిణాఫ్రికా, వెనిజులా వంటి ప్రముఖ దేశాలతో పాటు- గ్వాడలూప్, గిబ్రాల్టర్, మార్టినిక్, క్యురాకావ్ వంటి చిన్న దేశాల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొనడం విశేషం. విద్యార్థులు, డాక్టర్లు, న్యాయ వాదులు, సామాజిక వేత్తలు, కళాకారులు, ఉద్యమకారులుగా ఉన్న పోటీ-దారులు తమ దేశాల తరపున ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. ఇక పోటీ-ల్లో పాల్గొనే పోటీ-దారులు దాదాపు నెల రోజులపాటు- తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక, సాంస్కృతిక, వైద్య, చేనేత, ఆవిష్కరణ కేంద్రాలను సందర్శించనున్నారు. గత ఏడాది ముంబయిలో మిస్ వరల్డ్ ఈవెంట్ జరగగా.. ఈ ఏడాది మే 31న హైదరాబాద్ లోని హై-టె-క్స్ వేదికగా గ్రాండ్ ఫినాలే జరగనుంది. మిస్ వరల్డ్ పోటీ-లను వరుసగా రెండేళ్ల పాటు- భారత్ లో నిర్వహించడం తొలిసారి. ఈ అరుదైన గౌరవం దేశానికి మాత్రమే కాదు.. ముఖ్యంగా తెలంగాణకు కూడా విశ్వవేదికపై విశిష్ట గుర్తింపునిస్తుంది.



## పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిం చారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు-కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ-ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు- ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మితోపాటు- పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటు-వంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్య ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్థాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్ టస్రైక్స్‌లో మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

## వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతు

**ఉగ్రవాదులు భారత్ వైపు చూస్తే నూకలు చెల్లినట్టే**

**హెచ్చరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**భారత సైన్యానికి సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న సీఎం**

**తొలి అక్షరం/హైదరాబాద్,మే8:** భారత సార్వభౌమాధికారం వైపు కన్నెత్తి చూసినా అలాంటి వారికి ఈ భూమి మీద నూకలు చెల్లినట్టే అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉగ్రవాదులను హెచ్చరించారు. భారతీయ వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతు ఉందన్నారు. భారత వీర జవానులు తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ ఉనికి లేకుండా చేయగలరని అన్నారు. భారతీయ సైన్యం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్‌ను ఎవరూ ఆపలేరని, భారతదేశ రక్షణ కోసం మేమంతా ఒక్కటే అన్నారు. వీర జవానులు ఏ చర్య తీసుకున్నా అందుకు మద్దతుగా వారి వెంట నడవడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ముఖ్యమంత్రి ముందుండి ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి చిత్రపటాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వీర జవానులకు దేశం అండగా నిలబడుతుందని ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్‌కు గట్టిగా హెచ్చరించారు. భారత వీర జవానులకు దేశ ప్రజలందరూ అండగా ఉన్నామని, భారత దేశ సార్వభౌమాధికారం మీద ఎవరు దాడి చేసినా వారిని వదలిపెట్టబోమనే సందేశాన్ని ఈ తెలంగాణ గడ్డమీద నుంచి ఇవ్వడానికే ఈ ర్యాలీ నిర్వహించామని చెప్పారు. భారత వీర జవాన్లకు అండగా నిలబడి, వారికి ఒక స్ఫూర్తిని ఇవ్వ డానికి ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాల ప్రతినిధులు, మాజీ ఆర్మీ అధికారులు, రాష్ట్ర పోలీసు అధికారులు, సచివాలయ ఉద్యో గులంతా వేలాదిగా ఈ సంఘీభావ ర్యాలీకి తరలివచ్చి మన సైనికు లకు అండగా నిలిచినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు, పాకిస్తాన్ పాలకులతో పాటు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి ఈ దేశ సార్వభౌమాధికారంపై దాడి చేయాలనుకున్న ప్రతి ఒక్కరికీ ఈ ర్యాలీ ద్వారా హెచ్చరిస్తున్నాం అన్నారు. మా వైపు కన్నెత్తి చూసినా ఈ భూమి మీద మీకు నూకలు చెల్లినట్టే అన్నారు. ఈ భూమి మీద నివసించడానికి మీరు అర్హత కోల్పోయినట్టే అని అన్నారు. శాంతి ద్వారానే బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందాం అని, పాకిస్తాన్‌కు సైతం స్వతంత్రం వచ్చిందంటే అమరుడైన మహాత్మాగాంధీ శాంతియుత పోరాటం వల్లే అన్నారు. అమరుడైన మహాత్మాగాంధీ శాంతి సిద్ధాంతాన్ని పునికి పుచ్చుకున్న 140 కోట్ల భారతీయులు ప్రపంచంలో శాంతిని



కోరుకుంటూ అభివృద్ధి పథం వైపు దేశాన్ని నడిపించాలని కోరు కుంటున్నారని అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే ఒక గొప్ప దేశంగా, ఒక గొప్ప స్ఫూర్తినిచ్చే దేశంగా నిలబెట్టాలని కోరుకు ంటున్నారని పేర్కొన్నారు. మా శాంతిని, మా శాంతి ఆకాంక్షను, చేతగాని తనంగా ఎవరైనా భావిస్తే, మా భూ భాగంలో కాలుమోపి మా ఆడబిడ్డల నుదిటి సిందూరాన్ని తుడిచివేయాలని అనుకుంటే వారిని నేలమట్టం చేసే శక్తి మా వీర సైనికులకు ఉందన్నారు. వారికి 140 కోట్ల భారతీయులు అండంగా నిలబడుతారు. జై హింద్ అంటూ ముగించారు. ఈ ర్యాలీలో మంత్రివర్గ సహచ రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి , ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కు చెందిన ప్రతినిధులు, మాజీ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపా యాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదా య నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతు న్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు- చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ- వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీ-వర్ సెంటర్ ఏర్పాటు- చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజీనల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు- చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు- చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు- చేస్తున్నామని దామోదర రాజ నర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్స్‌లు విద్యార్థులకు అందుబాటు-లో ఉంచబోతు న్నామని, పేద వారికి వైద్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.

## జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ఓవైసీ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా నిర్వహించిన భారత సాయుధ దళాలకు, ప్రభుత్వానికి అభినందనలు తెలుపు తున్నానని అన్నారు. అలాగే టిఆర్ఎఫ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రచారం ప్రారంభించాలని, అమెరికా కూడా దీన్ని విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు.ఫిబ్రవరిలో హాఫీజ్ అబ్దుర్ రౌఫ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 'ఈ ఏడాది జిహాద్ చేయాలి' అని అన్నారని ఆయన గుర్తు చేసారు. 'జిహాద్' పేరిట భారతదేశంలో హత్యలు, భయోత్పాతం సృష్టించడమే వారి లక్ష్యమని, పాకిస్తాన్‌ను ఉగ్ర లిస్ట్ లో చేర్చాలని ఆయన కోరారు. అలాగేప్రభుత్వం కూడా ఉగ్రసంస్థను నిషేధించి పాకిస్తాన్‌పై ఆంక్షలు విధించాలని ఓవైసీ తెలిపారు. కశ్మీరీ ప్రజలను భారత్‌కు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని, పూంఛ్‌లో పౌరులు హత్యకు గురవడం, ఉరి ప్రాంతంలో ప్రజలు తమ ఇల్లు కోల్పోవడం తీవ్ర విషాదకరం అని తెలిపారు. అలాగే ఘటనలో బాధితులను ఉగ్రవాద ఘటనల బాధితులుగా గుర్తించి, వారికి తగిన పరిహారం అందించాలని అలాగే వారి ఇళ్లను తిరిగి నిర్మించాలని.. కేంద్ర ప్రభుత్వం అందుకు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికం కాదు : వీసీ సజ్జనార్

(మొదటి పేజీ తరువాయి)



ఇదే విషయంపై ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను ప్రశ్నించారు. తెలంగాణాలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు జీరో టికెట్ కోసం ఆధార్ ఉంటే చాలా..? ఖచ్చితంగా అప్డేట్ ఆధార్ కావాలా..? దయచేసి నిర్ధారించండి అని సజ్జనార్‌ను సదరు ప్రయాణికుడు కోరారు.దీనిపై ఎండీ సజ్జనార్ స్పందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ ఆధార్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, తదితర గుర్తింపు కార్డులను ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించి జీరో టికెట్లను తీసుకోవచ్చు. మహాలక్ష్మి-మహిళలకు ఉచిత రవాణా సదుపాయం స్కీమ్ అమలుకు ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికం కాదు అని వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు.

# మానుకోట నుండి జాతీయస్థాయికి ఎదగాలి

**● సమ్మర్ క్రికెట్ క్యాంప్ ప్రారంభించిన జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి**

**● టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 8:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో హెచ్పీఏ ఆధ్వర్యంలో డబ్ల్యూ డి సి ఏ సహకారంతో మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ గురువారం ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్ సారధి రెడ్డి అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి, టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ మాట్లాడుతూ సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ నిర్వహించడం శుభ పరిణామాలు అన్నారు. ఈ క్యాంపు ద్వారా విద్యార్థులు మంచి క్రికెట్ నేర్చుకొని రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదగాలని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థులు క్రీడాకారులు మంచి మెలకువలు నేర్చుకొని క్రికెట్ లో రాణించాలని కొనియాడారు. మహబూబాబాద్ జిల్లా క్రీడలకు పుట్టిల్లు అని అన్నారు క్యాంపు లో 200 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి బౌలింగ్ చేయగా, టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ బ్యాటింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ గౌరవ సలహాదారు బి విజయసారథి హెడ్ కోచ్ మెతుకు కుమార్, సహాయ కోచ్ తోట వినయ్, గ్రౌండ్ యజమాని నీలం వెంకటేశ్వర్లు, మెంబర్ అయిలి సంతోష్, శివసాగర్, అనిల్ యాదవ్, పెరుగు కుమార్, చెన్నకేశవులు, లాలు క్రీడాకారుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పహాల్గాంలో జరిగిన ఉగ్రవాద చర్యకు భారత్ ప్రతీకార చర్య

**● ఇది నయా భారత్" ఆపరేషన్ సిందూరా తో పాక్ లో భారత సైన్యం మెరుపు దాడులు ● భారత్‌తో పెట్టుకుంటే" పాకిస్థాన్ నేల మట్టం అవుతుంది ● ఇది కేవలం ట్రయల్ మాత్రమే..: యెంకనోళ్ళ వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 08:** ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో పర్యాటకుల పై విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన ఉగ్రవాదులనుభారత్ సైన్యం రాత్రి ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడులు జరిపారుపాక్ ఆక్రమిత కాశ్మీర్ లో మరియు పాకిస్థాన్ లో మొత్తం 9 చోట్ల భారత వైమానిక దళం ఉగ్రవాదుల స్థావరాలను నెల మట్టం చేశారు ఇది నయా భారత్ అని భారత్ తో పెట్టుకుంటే ప్రతీకార చర్యలు తప్పవని భారత సైన్యం నిరూపించిందిపాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూ వారికి ఆశ్రయం ఇస్తూ సహకరిస్తుంటే భారత్ చూస్తూ ఊరుకోదని నిరూపించిందిసిందూర పేరుతో భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై రాత్రి మెరుపు దాడులు చేయడం పట్ల యావత్తూ భారత్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని నరేంద్రమోదీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సిబిల్ స్కోర్ ఉంటేనే రాజీవ్ యువవికాసం రుణాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం నిరుద్యోగులని మోసం చేయడమే...

**● పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ ● రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగులని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**● రాజీవ్ యువ వికాసంలో దరఖాస్తుదారులందరికి రుణాలు ఇవ్వాలి**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామంలో యువకులతో జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశం ఇవ్వడం చేతకాని ప్రభుత్వం, రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగుల నుండి స్వయం ఉపాధి కోసం దరఖాస్తులు కోరిందని, రాష్ట్ర వ్యాప్తంగా 16.50 లక్షల మంది ప్రభుత్వంకి దరఖాస్తులు చేసుకున్నారని, అందరికి రుణాలు మంజూరు చేయడం చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, సిబిల్ స్కోర్ పేరుతో, బ్యాంకు షూరిటీ పేరుతో, బ్యాంకు డిపాజిట్ పేరుతో,అడ్డమైన నిబంధనల పేరుతో యువ వికాసం రుణాలు ఇవ్వకుండా మోసం చేసే ప్రయత్నం చేస్తూ నిరుద్యోగ యువతతో ప్రభుత్వం ఆడుకుంటుందని,ప్రతిష్టత్మాకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసంని ప్రభుత్వంమే నిరుగార్చిందని, ఇది అసమర్ధత ప్రభుత్వం అని బీరెల్లి దానయ్య ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క నిరుద్యోగులకి రాజీవ్ యువ వికాసంలో రుణాలు మంజూరు చేయాలనీ, లేకపోతే ప్రగతిశిల యువజనసంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని, నియోజకవర్గ ఎమ్మెల్యేల కార్యాలయం ముందు ధర్నా చేస్తామని, మంత్రులను అడ్డుకుంటామని,రాష్ట్లలో కాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలను వెంటనే డిఎస్సీ ద్వారా బర్తి చేయాలనీ, అలాగే రాష్టంలో అన్ని శాఖలలో ఖాళీగా ఉద్యోగాలను వెంటనే నిరుద్యోగుతో బర్తి చేయాలనీ, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, వెంటనే ప్రక్రియ ప్రారంబించాలని ప్రభుత్వంను డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు పంజాల మురళి ,గడ్డం నాగరాజు, సిద్ధులు ,వెంకటేష్, శ్రీశైలం ,రాజు, పాల్గొన్నారు.



# కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 8:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఉన్న నూతన కూరగాయల,పండ్లు, మాంసాహారం మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యామురళీ నాయక్ మహబూబాబాద్ నగర ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితరుల నిత్యావసర వస్తువులు అన్ని ఒకే చోట అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అందుకు తగు చర్యలు చేపట్టారు.మహబూబాబాద్ దినదినా భివృద్ధిచెందుతున్న తరుణంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సమీకృత వెజ్, నాన్‌వెజ్‌మార్కెట్‌ను అతి త్వరలో ప్రారంభించనున్నారు.ఆయా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.రద్దీని నివారించేందుకు మార్కెట్ కు వచ్చే వారికి, ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవకాశం ఉన్న అన్ని వైపులా రోడ్డు అనుసంధానం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మార్కెట్ నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

**● బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,మే 8:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు వెంటనే అందజేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగులు సబ్సిడీ రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ తప్పనిసరి పెట్టడంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలు పెట్టుకుని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకుంటే సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం ద్వారా ఎంతోమంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను కోల్పోతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడానికి గతంలో ఏ ప్రభుత్వం పెట్టని నిబంధన పెట్టి నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు జల్లిందన్నారు. నిరుద్యోగులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి సబ్సిడీ రుణాలు అందజేయడానికి ఇలాంటి నిబంధనలు పెట్టకుండా బ్యాంకులకు సంబంధం లేకుండా నేరుగా ప్రభుత్వమే రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడల యశిల్ గౌడ్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఎస్ఎన్ఎల్ఎస్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుక సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు జెవైజి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ భాలు మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యూఆర్ కంప్యూటర్ వరల్డ్ షాప్ ఓపెనింగ్‌కు హాజరై శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎఎంసి చైర్మన్ మహేంద్రనాథ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం దాచారం గ్రామానికి చెందిన సూరారం పరుశురాములు గురువారం రోజున నాగోల్ జైపూర్ కాలనీలో నూతన యూఆర్ కంప్యూటర్ వరల్డ్ సేల్స్ అండ్ సర్వీసింగ్ షాప్ ఓపెన్ చేసిన సందర్భంగా హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపినమోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, ఎన్ఎస్యూఐ జిల్లా కాంగ్రెస్ నాయకులు దాసరి ప్రవీణ్, సూరారం నగేష్, రాఖీ, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# ఆవుల శ్రీధర్ సోదరి ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట మే: 8:** రామన్నపేట మండలం నీర్నాముల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీధర్ సోదరి ఎంగేజ్మెంట్ కార్యక్రమం రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్ లో జరగగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పోషబోయిన మల్లేశం నీల దయాకర్ బొక్క మాధవరెడ్డి ఎండి అమీర్ బద్దుల రమేష్ నాయకులు జంగిలి నరసింహ ఆవుల నరేందర్ బొల్లం సతీష్ ముక్కాముల సత్తయ్య వల్లే.శేఖర్ రెడ్డి చల్లమల్ల గోవర్ధన్ ఎండి మోసబ్ సింగన బోయిన దశరథ గొలుసుల సత్తయ్య నోముల పెద్ద శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# బొడ్రాయి పండుగ మహోత్సవంలో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట మే 8:** రామన్నపేట మండలం సర్నేనిగూడెం గ్రామంలో బొడ్రాయి పండుగ గ్రామదేవతల పండుగలకునకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై గ్రామ దేవతల ఆశీస్సులు సర్నేనిగూడెం గ్రామం పై ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పోషబోయిన మల్లేశం బొక్క మాధవరెడ్డి దర్నే.రాణి ఎడ్ల మహేందర్ రెడ్డి సాల్వేర్ అశోక్ వేమవరం సుధీర్ బాబు బద్దుల రమేష్ ఎస్.కె చాంద్ బత్తుల వెంకన్న దార్నే. భాస్కర్ నీల దామోదర్ మిర్యాల మల్లేశం ఎడ్ల నరేందర్ రెడ్డి మద్యపూరి ఐలయ్య బొడ్డుపల్లి రాజు కడారి మల్లేశం పిట్ట మహేందర్ రెడ్డి నోముల లింగస్వామి జంగయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

# కట్ట బాల్ రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు - కోడలు కూతురు- అల్లుడు భార్య అమ్మానాన్న అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట మే 8:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన కట్ట బాల్ రెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్ధంగా అమ్మానాన్న అనాధాశ్రమం చౌటుప్పల్ నందు కుమారుడు -కోడలు కట్ట వెంకట నరసింహారెడ్డి మాలతి కుమార్తె- అల్లుడు అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి (సింగిల్ విండో వైస్ చైర్మన్ రామన్నపేట)భార్య కట్ట పుష్పమ్మఅన్నదాన కార్యక్రమం నిర్వహించినారుఈ కార్యక్రమంలో కూతురు గుత్త శాంతమ్మ మనవడు గుత్తా శివమణి రెడ్డితదితరులు పాల్గొన్నారు

# గొంగిడి మహేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీజేయూ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు యాదగిరిగుట్టలో ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా వారిని శాలువతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్‌షానూర్‌బాబా.వారితోపాటుజర్నలిస్టులు పాల్గొన్నారు.



## నూతనవధూవరులనుఆశీర్వదించిన (భాజప) మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ మే 8:** మండల కేంద్రంలోని బొల్లికొండ గ్రామం లోని పాపవత్ గోపీనాయక్ కీర్తి మాల ఆహ్వాన మేరకు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కాసుల రత్నయ్య,నెక్కొండ మండల ప్రధాన కార్యదర్శి, రాంపల్లి రాజగోపాల్,నెక్కొండ మండలం ఉపాధ్యక్షులు కాసుల రంజిత్,బిజెపి సీనియర్ నాయకులు నీలం ఎలేందర్, గూగుల్ నరేష్,భారత జనతా పార్టీ ముఖ్య నాయకులు,హాజరయ్యారు.

## వీరవెల్లిలో ఆత్మార్పణ వీరశిల





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వీరవెల్లి గ్రామం శివారులోని పోచమ్మ దేవాలయం ముందు ఆత్మహుతి వీరగ ల్లును కొత్త తెలంగాణ చరిత్రబృందం సభ్యుడు కుండే గణేష్ గుర్తించాడు. ఆత్మార్పణ శిలలో నడినెత్తిన కొప్పుతో కుడిచేత పెద్దకత్తి, ఎడమచేత లింగమో, ఫలమో పట్టుకుని నిల్చున్న వీరుడు ఆత్మాహుతికి సిద్ధమైనాడు. పై అంతస్తులో అతడు వీరస్వర్గమలంకరించినట్లున్నది. కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ రామోజు హరగోపాల్ శిల్పశైలిని బట్టి ఈ వీరశిల రాష్ట్రకూట(8,9) కాలానికి చెందిందని తెలిపారు. భక్త్యావేశంతో శివార్పణంగా ఆత్మాహుతి చేసుకునే గడతల, శూ లారోహణ, గళనిగళన, ఉదరచ్ఛేదన, సర్పదంష్ట్ర వంటి పద్ధ తులు పాటించిన వీరుల శిలలను అనేకం గుర్తించినట్లు వివరించారు.

## ధాన్యం గ్రేడ్ నాణ్యతను పరిశీలిస్తున్న ఏఈఓ మనీషా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలోని పిఎసిఎస్ కొనుగోలు కేంద్రంలో గురువారం రోజు రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని నాణ్యత పరిశీలన చేస్తున్న ఆత్మకూరు క్లస్టర్ ఏఈఓ మనీషా.ఈమె వెంటా కొనుగోలు కేంద్రం నిర్వహకులు, రైతులు ఉన్నారు. నాణ్యమైన ధాన్యం మార్కెట్ తీసుకుని వచ్చి ప్రభుత్వ నిర్ణయించిన గరిష్ట ధరను పొందాలని రైతులకు సూచించారు. ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని రైతులతో మాట్లాడుతూ అన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/హుజురాబాద్:** తెలంగాణ ఉద్యమకారుడు ప్రస్తుత రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్న 58 జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల మైదానంలో మొక్కలు నాటి ప్రభాకర్ అన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్, ఉపాధ్యక్షులు మేకల రాజు కుమార్, చల్లూరి విష్ణువర్ధన్, మరియు ప్రధాన కార్యదర్శి పంజాల రాజు గౌడ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పిట్ట సాయి, బాలు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ కోసం పని చేసేవారికే పదవులు

- ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్



**తొలి అక్షరం/దంతాలపల్లి మే 08:** దంతాలపల్లి మండల కేంద్రంలో కుమ్మరికుంట్ల గ్రామము బాలాజీ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి,టిపిసిసి ఆదేశాలు మేరకు, రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ సూచనలతో డీసీసీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన వారికి సంస్థాగత పార్టీ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు.కష్టకాలంలో పార్టీ కోసం పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుందని, అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు.తానూ కూడా పార్టీ కోసం పని చేశానని, నా పనిని చూసే అధిష్టానం తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిందన్నారు.అలాగే డోర్నకల్ నియోజకవర్గంలో ఏంతో మంది కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రతిపక్షంలో ఉన్నపుడు, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేశారని గుర్తు చేశారు.అవకాశం వచ్చినా రాకపోయినా పదవులు ఉన్నా లేకున్నా పార్టీ సిద్ధాంతం కోసం పని చేస్తే పదవులు అవే వస్తాయన్నారు.జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయిలలో పర్యటించి, అందరి అభిప్రాయాలు తీసుకుని, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలను ఒపీనియన్ తీసుకుని ఆశావహుల జాబితాను తయారు చేసి, అధిష్టానానికి పంపిస్తామని చెప్పారు.మండల పార్టీ అధ్యక్ష పదవికి , బ్లాక్ అధ్యక్ష పదవికి , గ్రామ అధ్యక్షుల కోసం పలువురు అప్లికేషన్ ఫారం నింపి దరఖాస్తు చేసుకున్నారు.సమావేశంకు గ్రామాల నుంచి అనుకునంత కార్యకర్తలు రాకపోవడంతో, నాయకుల పని లోపాన్ని ఆయన గుర్తించారు.ఇంకా కొన్ని రోజులు గడువు ఇచ్చి గ్రామాలలో సభలు పెట్టి,కమిటీల గురించి అందరికి తెలియచేయాలనీ ఆశావాహులను గుర్తించాలని, ఎవరికైనా పార్టీ కోసం పనిచేయాలని ఉచ్చాహం ఉంటుందని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి పరిశీలకులు రవళి రెడ్డి, దంతాలపల్లి మండల అధ్యక్షులు,తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ బట్టు నాయక్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసోజు రాజశేఖర్ ,సంపేట రాము , మాజీ ఎంపిటిసి కొమ్మినేని సతీష్ , దంతాలపల్లి మండలం యూత్ అధ్యక్షుడు సంపేట సురేష్ ,జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మార్కెట్ చైర్మన్లు,డైరెక్టర్లు,గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నవతెలంగాణ రిపోర్టర్‌ను పరామర్శించిన నాయకులు





**తొలి అక్షరం/రామన్నపేట మే 8:** నవ తెలంగాణ రిపోర్టర్ బూరుగు వెంకటేష్ మాతృమూర్తి బూరుగు లక్ష్మమ్మ ఇటీవల వృద్ధాప్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మండల కేంద్రంలోని వెంకటేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్య సొసైటీ అధ్యక్షులు కందుల హనుమంతు, సిపిఎం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. **పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి.** రామన్నపేట పట్టణ కేంద్రం లోని ప్రముఖ పత్రికా విలేకరి బూరుగు వెంకటేశం మాతృమూర్తి పరమాపదించడం తో, స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకొన్న మల్లికార్జున స్కూల్స్ అధినేత, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారేపల్లి మల్లారెడ్డి గురువారం వెంకటేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరంఅనారోగ్య కారణాల వల్ల విశ్రాంతి తీసుకుంటున్న రామన్నపేట పట్టణ మాజీ సర్పంచ్, మాజీ ప్రదేశిక సభ్యులు ఆకవరపు మధుబాబు ను మల్లారెడ్డి పరామర్శించి, 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కూనూరు కృష్ణగౌడ్, తదితరులున్నారు.

# కగార్ ఆపరేషన్" పేరిట ఆదివాసీలను చంపడం తక్షణమే నిలిపివేయాలి



**తొలి అక్షరం/నరసింహుల పేట మే 8:** మావోయిస్టులతో వెంటనే శాంతి చర్చలు జరపాలి. నర్సింహులపేట మండల కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకుడు "అఖిలభారతం రైతుకూలీ సంఘం" (ఏఐకేఎం ఎస్.)జిల్లా ప్రధాన కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు అన్నారు గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కేంద్ర బిజెపి ప్రభుత్వం తన హిందుత్వ ఎజెండాకు అనుకూలంగా భారతదేశంలో నరమేధం సృష్టిస్తున్నది. పౌర హక్కులను కాలు రాస్తున్నది. ముఖ్యంగా మధ్యభారతంలో ఛత్తీస్గడ్, మధ్యప్రదేశ్ జార?ండ్, తెలుగు రాష్ట్రాల అడవుల్లో అత్యంతవిలువైనఅపారమైన అటవీ సంపద దానికి తోడు అరుదైన విలువైన 42 రకాల కనిజ సంపద కూడా కలదు. దానిని తన తైనాతీలైన బహుళ జాతి సంస్థలు ఆదాని, జిందాల్, వేదాంత, అంబానీ లాంటి వాళ్లకు దోచి పెట్టుటకు ప్రభుత్వం కుట్ర చేస్తుంటే ఆదివాసిప్రజలుతమమనుగడకే ముప్పు వచ్చిందని ఎదురు తిరిగి పోరాడుతున్నారు. వీరిని నక్సలైట్లుగా ముద్ర వేసి చంపేస్తున్నారు. పసిపిల్లలు, స్త్రీలు, వృద్ధులని చూడకుండా గూడాలకు గూడాలే తగలబెట్టి సజీవ దహనం చేస్తున్నారు. తమ పొట్ట కోసంపొద్దస్తమానం అటవీపై పోడు వ్యవసాయంపై ఆధారపడి బ్రతికే ఆదివాసి కుటుంబాలను వారికి జీవనాధారమైన అడవిలో అందులో ఉండే 42 రకాల విలువైన అపారమైన ఖనిజ సంపదను బహుళ జాతి సంస్థలకు దోచి పెట్టుటకు, ఆదివాసి జాతిని అంతం చేయుటకు ప్రభుత్వం కంకణం కట్టుకున్నది. ఈ ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, తక్షణమే ఆదివాసి గిరిజనుల ను చంపి వేయడాన్ని ,హత్యాచారాన్ని చేయడాని, ఆపివేయాలి. కర్రెగుట్ట ప్రాంతం నుండి కేంద్ర సాయుధ బలగాలను వెనక్కి పిలిపించాలని తక్షణమే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని అన్నారు. ఈ అంశంపైనే రేపు 9వ తేదీ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 10 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ అనంతరం సదస్సు ఉంటుంది ఈ కార్యక్రమానికి ప్రజలు, ప్రజాస్వాంకవాదులు హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరారు.ఇంకాఈకార్యక్రమంలో పార్టీ తొర్రూర్ డివిజన్ కమిటీ నాయకుడుజాటోత్బిక్షపతి,నరేష్,జాటోత్ రైల్,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు
- ప్రతి పేదవాడికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు ?
- డోర్నకల్ నియోజకవర్గంలో కొన్నివేల కోట్ల అభివృద్ధి పనులు ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే?: ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్



**తొలి అక్షరం/నరసింహుల పేట మే 08:** రానున్న రోజుల్లో భారత దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బూత్ స్థాయి నుండి కష్టపడి పని చేస్తేనే ఫలితం వస్తుందని డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సంస్థ గత పార్టీ నిర్మాణం భవిష్యత్తు స్థానిక సంస్థల ఎన్నికల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించారు. ఈ సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు పిసిసి అబ్జర్వర్ రవళి రెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణ పార్టీ సిద్ధాంతం ప్రకారం కార్యకర్తలు నడుచుకోవాలని క్రమశిక్షణ పాటించకపోతే ఎలాంటి కార్యకర్తలైనా ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుండెలో పెట్టి పార్టీ చూసుకుంటుందని వారు ఇతబోధ చేశారు. ప్రతి వార్డు నుండి బూతు నుండి క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తేనే ఎన్నికలు నిర్వహణలో ఈజీగా ఉంటుందని వారు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఎన్నిక గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించాలని వారి పేర్కొన్నారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తించి పదవులు ఇస్తామని వారు తెలిపారు. కార్యకర్తలు అధైర్య పడవద్దు అని గులాబీ మాటలు విని కెసిఆర్ కు మరోసారి నమ్మి మోసపోవద్దని వారు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ గుండా గాని వెంకన్న గౌడ్ పొన్నం శ్రీకాంత్ దసరా నాయక్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి మండల సమన్వయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్ మండల సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తోట సురేష్ లింగారెడ్డి రజనీకాంత్ రెడ్డి రవీందర్ రెడ్డి అలవాల శ్రీనివాస్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు రామకృష్ణ శ్రీనివాస్ ఉప్పలయ్య మల్లయ్య వీరన్న అనిల్ నరేష్ ప్రవీణ్ మధుకర్ రెడ్డి అవిలయ్య ముఖేష్ యాదగిరి బిక్షం నవీన్ ఉపేందర్ గౌడ్ నరేష్ సురేష్ సుమన్ యాకయ్య మున్వర్ వెంకన్న బిక్షం తదితరులు పాల్గొన్నారు...

# సూరెపల్లి సుజాతపై చర్యలు తీసుకోకుంటే తగిన గుణపాఠం చెబుతాం

- ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్ట్ దుర్మార్గం
- రాష్ట్ర ప్రతినిధి రాణి రుద్రమ దేవి

**తొలి అక్షరం/నర్సంపేట మే 7:** నర్సంపేట పట్టణంలో ప్రెస్ మీట్ లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిరాణిరుద్రమదేవి.మాట్లాడుతూ..ఆపరేషన్ సింధూర్ పై సోషల్ మీడియాలో ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్ట్ దుర్మార్గం అనిసుజాత తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు ఆపరేషన్ సింధూర్ పైయావత్, ప్రపంచమంతా భారత్ కు మద్దతు ఇస్తుంటేసుజాత లాంటి కొంతమంది అర్బన్ నక్సల్స్ దేశ సమగ్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారని వీరి మాటలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని తెలియజేసారు అంతే కాకుండా 26 మంది మహిళల సింధూరాన్ని తుడిచేసిన నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదు? ముఖ్యమంత్రి సహా రాష్ట్ర ప్రభుత్వం కూడా సైనిక చర్యలకు సంఘీభావం తెలిపింది కానీ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలిగా ఉంటూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తారాసిఎంనియమించిన వ్యక్తే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మౌనమేల?సీఎం వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాల్సిందే అని సూరెపల్లి సుజాతపై చర్యలు తీసుకోకుంటే తగిన గుణపాఠం చెబుతాంఒక మహిళగా ఉండి మహిళలు చేత నిర్వహించబడిన ఆపరేషన్ సిందూర్ ను ఎగతాళి చేయడం దుర్మార్గందేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) కూనమల్ల పృథ్వీరాజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రం సరిత, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ యార్డు గోదాములలో ధాన్యాన్ని నిలువ చేస్తున్న ప్రక్రియను పరిశీలిస్తున్న ఎఎంసి చైర్మన్ ఐనాల చైతన్య రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రాంపూర్లో గల మార్కెట్ యార్డ్ గోదాములలో రైతులనుండి వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు లారీల ధ్వారా దించి నిల్వ చేస్తున్న ప్రక్రియను పరిశీలుస్తున్న ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి. వడ్ల కొనుగోలు కేంధ్రాల వద్ద సంచులలో నింపిన ధాన్యాన్ని మిల్లర్లకు సరఫరా చేయటానికి లారీల కొరత లేకుండా చూడాలని లారీల కాంట్రాక్టర్లకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా లారీల ధ్వారా వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు లారీలను ఆపకుండా త్వరగా అన్లోడు చేసి కేంద్రాల వద్దకు పంపాలని మిల్లర్లకు చెప్పటం జరిగింది.

# సాక్షి ఎడిటర్ ఇంటి పై దాడికి నిరసన

- ఖండించిన సంఘాలు,పార్టీల నాయకులు, కుల సంఘాలు
- మహబూబాబాద్ పట్టణంలో ర్యాలీ
- అంబేద్కర్ సెంటర్లో నిరసన



**తొలి అక్షరం/ మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 8:** మహబూబాబాద్ సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుం జయ రెడ్డి విజయవాడలో నివాస గృహంపై ఏపీ పోలీసులు చేసిన దాడినీ నిరసిస్తూ మహబూబాబాద్ పట్టణంలో నిరసన ర్యాలీ రాస్తారోకో నిర్వహించారు. జర్నలిస్టు సంఘాల నాయకులు, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎమ్మెల్యే డెమోక్రసీ, బిఆర్ఎస్ తో పాటు ఎల్ హెచ్ పి ఎస్, సేవాలాల్ సేన, కెవిపిఎస్, మా అసోసియేషన్,వికలాంగుల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి ముత్యాలమ్మ సెంటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్ కు చేరుకున్నారు. అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.సాక్షి ఎడిటర్ ఇంటిపై ఏపీ పోలీస్ స్టేషన్ దాడులు అమానుషమన్నారు. ఏపీ పోలీసులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ పత్రిక స్వేచ్ఛకు భంగం వాటిల్లేలా చేస్తున్నారన్నారు. నిజాలని నిర్భయంగా రాసే పత్రికల గొంతు నొక్కి ప్రయత్నం చేస్తే మేధావులు ప్రజాస్వామ్యవాదులు సహించబోరని హెచ్చరించారు. సిపిఐ నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, బానోతు లింగ్యా నాయక్, మంద శంకర్, సిపిఎం నాయకులు సమ్మెట రాజమౌళి, రామ్మూర్తి, మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం, కాంగ్రెస్ నాయకులు పద్మ ప్రవీణ్ కుమార్, అంజన్, శ్రీను, జన్నారపు విక్రం, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు హెచ్ లింగ్యా, గుజ్జు దేవేందర్, బి ఆర్ ఎస్ నాయకులు మందుల రఘు, ఎల్ హెచ్ పి ఎస్ నాయ కులు గుగులోతు భీమ నాయక్, మంగీలాల్ నాయక్, ధరవత వెంకన్న నాయక్,జర్నలిస్టు సంఘం నాయకులు సిహెచ్ ఉదయ దీర్, పద్మం మహేష్, ఆకుల నవీన్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, విద్యార్థి సంఘాల నాయకులు సూర్య ప్రకాష్, కేలోత్ సాయికుమార్, ఇరుగు మనోజ్ కుమార్, పాషా, శంకర్,ఫజల్ దాసరి సారయ్య, శివ వర్మ, సాక్షి జర్నలిస్టులు ఈరగాని బిక్షం, అర్రం రమేష్ చందర్, బోనగిరి శ్రీనివాస్, ఇరుకుల కిరణ్, కుమార్ జిల్లెల్ల, మూడు మురళీమోహన్, చింతకుంట్ల యాకా%శీ%బ్రం, పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలు

- పట్టించుకోని అధికారులు.. ప్రజా ప్రతినిధులు

**తొలి అక్షరం/నరసింహుల పేట మే 8:** గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలు ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి. కుక్కల దాడి వల్ల చాలా మంది గాయపడుతున్నారు, కొన్ని సందర్భాల్లో మరణాలు కూడా సంభవిస్తున్నాయి. ఈ సమస్యను అరికట్టడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. విచ్చలవిడిగా కుక్కల వల్ల కలిగే నష్టం:దాడి మరియు గాయాలు:కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలపై దాడి చేస్తాయి, దీనివల్ల గాయాలు, కొన్నిసార్లు తీవ్రమైన గాయాలు కూడా సంభవిస్తాయి. భయంకుక్కల స్వైర విహారం ప్రజల్లో భయాన్ని కలిగిస్తుంది, దీనివల్ల వారు రోడ్లపై నడవడానికి లేదా బయటకు వెళ్ళడానికి భయపడతారు. మరణాలు:కొన్ని సందర్భాల్లో కుక్కల దాడి వల్ల ప్రజలు మరణిస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు:కుక్కల సంఖ్యను నియంత్రించాలి:వీధి కుక్కల సంఖ్యను నియంత్రించడానికి పశుసంవర్ధక శాఖ మరియు కలిసి తగిన చర్యలు తీసుకోవాలి. కుక్కల నశనం:వీధి కుక్కలను చంపడం కంటే, వాటిని పట్టుకుని ఆశ్రయ సదుపాయాలు కల్పించడం మంచిది. ప్రజలకు అవగాహన కల్పించాలి:ప్రజలకు కుక్కల గురించి మరియు వాటిని ఎలా నియంత్రించాలనే దాని గురించి అవగాహన కల్పించాలి. ప్రమాదాలను నివారించాలి:ప్రజలకు కుక్కల దాడి నుండి రక్షణ కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలి.మండల ప్రజలు కోరుతున్నారు



# ఘనంగా గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన మాజీ ప్రభుత్వ విప్ తాజా మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి, నాయకులు







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,మే 8:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఎన్డీసీసి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం ఆలేరు నియోజకవర్గం లోని 8 మండలాల్లో కేక్ కటింగ్లు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో యాదగిరిగుట్ట బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డికి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సతీసమేతంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి పాదాల వద్ద గొంగిడి దంపతులను గజమాలతో సత్కరించి భారీ కేక్ కట్ చేశారు. అనంతరం భారీ ర్యాలీగా గుండ్లపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ అభిమాన నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సీతారామ మరో కాళేశ్వరం

# తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు.. విశ్వ జంపాల

- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ రీ డిజైన్, రీ ఇంజనీరింగ్ తో ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరం ప్రాజెక్టుగా మారిందని... విశ్వ జంపాల ఆరోపించారు

**తొలి అక్షరం/ మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 8:**తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గురువారం గార్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశ్వ జంపాల ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మొదటి నిర్దేశిత ప్రాంతాలైనా ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజక వర్గ ప్రాంతాలకు నీళ్ళు ఇవ్వకుండా తీరని ద్రోహం చేశారని ఆయన అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ రీ డిజైన్, రీ ఇంజనీరింగ్, రీ ఎస్టిమేషన్ తో ఈ ప్రాజెక్టు నిర్మాణంలో పెద్ద మొత్తంలో అవినీతి అక్రమాలు చోటుచేసుకుని, నాణ్యత లోపించడమే గాక ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతాలను విస్మరించడం జరిగిందని విశ్వ జంపాల అన్నారు. ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుకు 9 సంవత్సరాల కాలంలో పదివేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా క్రొత్త ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రజాధనం విచ్చలవిడిగా దుర్వినియోగం అవుతుందన్నారు. అవినీతి అక్రమాలతో పాటు అధికార దుర్వినియోగం కూడా జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్ట్ జలసాధన కోసం బహుముఖ పోరాటాన్ని నిర్వహించనున్నామని పేర్కొన్నారు. 100 మంది సంతకాలతో దేశంలో, రాష్ట్రంలో ఉన్న 100 మంది అధికార, అనధికార, రాజకీయ ప్రముఖులకు సీతారామ ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలు, అన్యాయం గురించి వివరిస్తూ లేఖలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 10వ తేదీన గార్ల మండల కేంద్రంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు జలసాధన కమిటీని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, కుల సంఘాలతో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతి, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుగులోత్ సక్రు, టిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, పానుగంటి రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, టిడిపి మండల నాయకులు రంగరాజు, శివాజీ, కత్తి సత్యం బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, తెలంగాణ గిరిజన సంఘం నాయకులు బానోత్ హరినాయక్, బిజెపి మండల నాయకులు అజ్మీర రాము, న్యూ డెమోక్రసీ నాయకులు మాలోత్ మాన్య నాయక్ నాయకులు చిలక నరసయ్య, సంగిశెట్టి ప్రభాకర్, అంకె పాక కిరణ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



# ఘనంగా మాజీ డిసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లింగరాజుపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా లింగరాజుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండల నాయకులు వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనర్సింహాస్వామి ఆశీస్సులతో ఆరోగ్యంగా ఉండాలని భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కావటి స్వామి , ఎర్ర లింగారెడ్డి, ఎర్ర వెంకటరెడ్డి, ఆలేరు యూత్ ప్రధాన కార్యదర్శి ఎర్ర నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడవరోజు పల్లివాడ గ్రామంలో గంగాభవాని విగ్ర ప్రతిష్ట కార్యక్రమం






**తొలి అక్షరం/రామన్నపేట మే 8:** మూడవరోజు పల్లివాడ గ్రామంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పండితులు చిట్యాల వెంకటేశ్వర స్వామి ధనుంజయ బ్రహ్మానంద స్వామి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దూదిమెట్ల సైదులు యాదవ్ పెద్ద గొల్ల దండిగ పరమేష్ యాదవ్ సారీ గొల్ల పావిరాల అంజయ్య యాదవ్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నగేష్ యాదవ్ బెల్లి నరసయ్య యాదవ్ దండిగా పాండు యాదవ్ కల్లూరి ఐలయ్య యాదవ్ బై కానీ నరసయ్య యాదవ్ కల్లూరి నరసింహ యాదవ్ కంబాలపల్లి మధు యాదవ్ దండిగా నాగరాజు యాదవ్ కల్లూరీ నరసయ్య యాదవ్ పోచబోయిన ఐలయ్య యాదవ్ భాష బోయిన మచ్చ గిరి యాదవ్ దండిగా రామాంజనేయ యాదవ్ గ్రామ యాదవ సంఘం సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో విజయవంతంగా చేయడం జరిగింది

# అనారోగ్యంతో మృతిచెందిన బాలనర్సయ్య కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** కీర్తిశేషులు ఇమ్మడి బాల్నర్సయ్య (పంబాల) అనారోగ్య కారణంగా మృతి చెందినందున వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపి ఆర్థిక సహాయాన్ని అందించిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.ఈకార్యక్రమంలో టీపీసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, కాంగ్రెస్ నాయకులు ఎగిరి యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శికిలం శ్రీనివాస్, జెట్టసిద్దులు, ఎగ్గిడి శ్రీశైలం, ఎండి సలీం, కట్టె గుమ్ముల సాగర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అశోక్ ,ఆలేటి పాండు, తుంగ కుమార్, అంగడి ఆంజనేయులు, ఉదయ్, పాము అనిత, పాల్గొన్నారు.



# సీఎస్కే విల్లాలో డివైడర్ల తొలగింపు, చెట్ల నరికివేతపై ఫిర్యాదు

- మున్సిపల్ కమిషనర్‌కు, తహసిల్దార్‌కు, ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు
- కాలనీ వాసులతో పాటు పట్టణ బిజెపి అధ్యక్షుడు కోరమోని హరి భూషణ్ పటేల్





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 08:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణానికి తలమానికంగా మారిన సీఎస్కే విల్లాలో, విల్లాలోని యజమానులందరూ కాలనీ అభివృద్ధి కొరకై, ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవడానికి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎలక్షన్లు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే ప్రతి ఎలక్షన్లలో లాగానే ఈ సంవత్సరం కూడా గత కమిటీ పదవి కాలం పూర్తయి తిరిగి కొత్తగా కొత్త కమిటీ కై ఎలక్షన్లు జరుపుకోవాల్సిన తరుణంలో కాలనీ అభివృద్ధి పనుల పేరిట కొంతమంది పెద్ద మనుషులు డివైడర్లను తొలగించడం, డివైడర్ల మధ్యలో పర్యావరణ పరిరక్షణ కొరకై, పర్యావరణం సమతుల్యం దిశగా నాటిన చెట్లను పూర్తిగా నరికి వేయడం, ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్న ఇలాంటి పనులకు కాలనీ వాసులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆందోళన చెంది, భయాందోళనలకు గురవుతూ స్థానిక మున్సిపల్ కమిషనర్ కు, ఫరూక్ నగర్ మండల తాసిల్దార్ కు, ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు. గతంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు అడ్డం కావడంతో వాటిని తొలగించే ప్రయత్నం చేయగా, ప్రస్తుతం డివైడర్లను కూల్చి వేస్తూ చెట్లను నరికి వేస్తున్న కొంతమంది వాల్టా చట్టం కింద కేసు నమోదు చేసే ప్రయత్నం చేశారని, మరి ఇప్పుడు చెట్లను పూర్తిగా తొలగించిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్టు కాలనీవాసులు తెలిపారు. పెద్ద మనుషులుగా చలామణి అవుతూ వారు చేస్తున్న ఈ చేష్టలకు కాలనీ బ్లూ ప్రింట్ పూర్తిగా మారిపోనున్నదని, అధికారులు కూడా రాజకీయ నాయకుల అండదండలతో కాలనీవాసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని, అభివృద్ధి జరగాలి కానీ ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు, నచ్చినట్టు చేసుకుంటూ పోతే కాలనీ రూపురేఖలలో అనేక వ్యత్యాసాలు ఏర్పడుతాయని , తద్వారా విల్లా యజమానులకు, కాలనీవాసులకు నష్టం జరుగుతోందని, రాజకీయ నాయకుల అండదండలు నేతలపై కాకుండా కాలనీవాసులపై ఉండాలని, అందరికీ మంచి జరిగే విధంగా నేతలు నాయకులు ప్రయత్నించాలని, ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు చేసుకుంటూ పోతే కాలనీలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని, మున్సిపాలిటీకి టాక్స్ లు కడుతున్న కాలనీవాసుల మీదే అధికారుల నిర్లక్ష్యం పనికిరాదని, కొందరు పెద్దమనుషులుగా చలామణి అవుతూ డివైడర్లను కూలగొడుతూ చెట్లను నరికి వేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకుని కాలనీవాసులకు న్యాయం చేయాలని , కాలనీవాసులు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అభివృద్ధి పేరు చెప్పి అధికారులను చెప్పు చేతల్లో పెట్టుకుని కాలనీవాసుల మీద కక్ష సాధింపు చర్యలు చేయడం ఆ పెద్ద మనుషులకు తగదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించకుంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు కాలనీ వాసులు తెలిపారు.



## శ్రీ రుక్మిణి సత్యభామ విమాన గోపురం సుదర్శన చక్ర పున ప్రతిష్ట

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 8:** మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని పునాతన చరిత్ర ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత,శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి సమక్షంలో ఆలయ కమిటీ వారిచే సమావేశం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయం యొక్క విమాన గోపురం సుదర్శన చక్రం భిన్నమైనందున పున: ప్రతిష్ట నిర్వాహణ కార్యక్రమాన్ని చేపట్టడానికి దేవాలయ కమిటీసభ్యులు,భక్తుల సలహాలు సూచనలు తీసుకోని,ఈ కార్యక్రమాన్ని దైవకార్యక్రమంగా మళ్ళీ మన గుడిని ప్రతిష్ట చేస్తునట్లుగా భావించి,ప్రతి ఒకరు ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసే విధంగా ఉండాలి అని కోరారు.అనంతరం కలపాత్రం ఆవిష్కరణ చేశారు.స్వస్తిశ్రీ చంద్రమానేనా శ్రీ విశ్వావసు నామ సంఎవర జైష్ఠ శుఎదశమి గురువారము రోజున ది:05.06.2025 ఉదయం 7:56 గంటలకు హస్త నక్షత్రయుక్త మిధున లగ్న పుష్కరాంశమున శిఖరచక్ర ప్రతిష్ట కుంభాభిషేకం చేపడతారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

- ఇదొక సువర్ణ అవకాశం
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 8:** తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్‌సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆసక్తి గల అర్హులైనఅభ్యర్థులు.. తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని.ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థుల అర్హతలుఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతోఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్)డిప్లొమా (సివిల్)బి.టెక్ (సివిల్)లేదా ఇతర సమానమైన అర్హతదరఖాస్తు విధానం దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025 మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/- చెల్లించి పొందవచ్చు.దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే). ఫీజు వివరాలు ఓసి అభ్యర్థులకు రూ.10,000/-బీసీ అభ్యర్థులకు రూ.5,000/-ఎస్సీ/ఎస్టి అభ్యర్థులకు రూ.2,500/-లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని. అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని అట్టి ప్రకటన లో కలెక్టర్ పేర్కొన్నారు.

# బునాదిగానీ కాల్వ పునరుద్ధరణ పనులు చేయాడానికి సర్వే నిర్వహిస్తున్న కాంట్రాక్టు సిబ్బంది





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా లోని భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, నియోజకవర్గాల్లో వ్యవసాయ భూములు సాగులోకి తీసుకుని రావడానికి సాగునీటి వనరుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం వైఎస్సార్ ప్రభుత్వంలో ప్రారంభించిన బునాదిగానీ కాల్వను పూర్తి చేయకుండా అసంపూర్తిగా ఉన్న కాల్వను తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కంటితుడ్పు చర్యలే తప్ప పూర్తి స్థాయిలో పనులు చేయలేదు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బునాదిగానీ కాల్వ పునరుద్ధరణ పనులు చేయాటానికి పునుకున్నది. ప్రస్తుతం తెలంగాణాలోని కాంగ్రెసు ప్రభుత్వం 269 కోట్లు కేటాయించి పునరుద్ధరణ పనులు చేయాలని పూనుకున్నది. ఇది రైతుల కోసం పరితపించే ప్రభుత్వం వెంటనే కాల్వ పూర్తిస్థాయిలో కాకపోవడంతో రైతులకు ఉపయోగంలో లేకుండా పోయింది. రైతులు ఎమ్మెల్యేలకు వినతులు సమర్పించండంతో వారి వినతులను పరిశీలనలోకీ తీసుకుని భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి ఎమ్మెల్యేల చోరవ వలన కాల్వ పునరుద్ధరణ పనులు చేయటానికి ప్రభుత్వం 269 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించడానికి కాంట్రక్టర్లకు అప్పగించినదీ. దుగ్గిరెడ్డి, సునీల్ రెడ్డిల సాయిపావనీ కంపెనీ ఆధ్వర్యంలో పనులు చేయటానికి కాల్వకు కావలసిన భూమిని సర్వేచేస్తున్నారు.60మీటర్ల వెడల్పుగా విస్తరణ పనులు నిర్వహించటానికి సర్వేయర్లు బాలాజీ,కిషోర్ లు వారికి సహాయకులుగా సత్తీష్, చిన్న రాయుడులు కాల్వకు కావలసిన భూమి సర్వేపనులు నిర్వహిస్తున్నారు. ఈ కాల్వను మక్తాఅనంతారం నుంచి దర్మారం వరకు 98 కిలోమీటర్లు పోడవు కాల్వ లోపల6.5మీటర్ల వెడల్పుగా అనాజిపురం, బునాదిగానీ చెరువు పైల్వాన్ పురం, ధర్మారం 3రిచ్లుగా విభజించి పనులు పూర్తి చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ కాల్వ నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులు విచార వధనంతో ఉన్నారు. అటు భూములు పోయినవి ఇటు నీళ్లు రాకపోయా రెండికి చెడిన రేవడి అయింది అని కాంగ్రెసు ప్రభుత్వం త్వరగా పూర్తి స్థాయిలో కాల్వను చేయించాలని రైతులు కోరుతున్నారు. ఎమ్మెల్యేలు కాంట్రాక్టరును తొందరగా పూర్తిచేయాలని వారిని పనులు జరుగుతున్న వివరాలు వెంటవెంటనే తెలుసుకుంటుంటే పనులు పూర్తి చేయడం జరుగుతుందని రైతులు అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.ఇది ప్రజాప్రభుత్వం,రైతుల ప్రభుత్వం కనుక ప్రజల,రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కారించాలని కోరుకుంటున్నారు.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### - జిల్లా విద్యాధికారికీ వినతిపత్రం అందచేసీన ఎస్ఎఫ్ఐ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే8:** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎలాంటి పర్మిషన్ లేకుండా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న శ్రీ చైతన్య ఇతర ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ వినతిపత్రం అందజేయడం జరిగింది. మరి కొద్ది రోజుల్లో మూతబడనున్న శ్రీ చైతన్య పాఠశాలలు. విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమతంగా ఉండాలి అని కోరుతున్న ఎస్ఎఫ్ఐ.



# తల సేమియా అవగాహన ర్యాలీ

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 8:** క్షేత్రస్థాయి సిబ్బంది తలసీమియా వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కలిగించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు .ప్రపంచ తలసీమియా దినోత్సవం సందర్భంగా గురువారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుండి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసు తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , టీ హబ్, పాలియేటివ్ కేర్, డిఐఈసిద సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ ర్యాలీ ని వుద్దేశించి డిఎంహెచ్ఓ మాట్లాడుతూ 2025 ప్రపంచ తలసేమియా దినోత్సవం యొక్క థీమ్ " తలసేమియా కోసం కలిసి సమాజాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం అని ." ఈ థీమ్ తలసీమియాతో బాదపడుతున్నవారికి మద్దతు ఇవ్వడానికి సమిష్టి ప్రయత్నాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. జిల్లాలో దాదాపుగా 167 మంది చిన్నారులు తలసీమియా వ్యాధితో బాధపడుతున్నారని , ఇది ఒక జన్యు సంబంధమైనటువంటి వ్యాధి అని,వ్యాధితో బాధపడుతున్నవారు, వారి కుటుంబ సభ్యులు జన్యు పరీక్షలు చేయించుకోవాలని అలాగే మేనరిక వివాహాలు కూడా సరికాదన్నారు. వీరికి తరచుగా రక్త మార్పిడి అవసరము ఉంటుందన్నారు. నెలల వయస్సులోనే ఈ వ్యాధి లక్షణాలను మనం గుర్తించవచ్చునని వీరిలో ఎదుగుదల సరిగా ఉండదని మొహం పీక్కుపోయినట్లుగా ఉండి నీరసంగా ఉంటారని తొందరగా అనారోగ్యం బారిన పడతారన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వీరికి ప్రతి రెండు మూడు వారాలకు ఒకసారి రక్త మార్పిడి అవసరం ఉంటుందని అలాగే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న కుటుంబ సభ్యులు, వివాహం చేసుకోవాలనుకున్నప్పుడు అలాగే గర్భవతి కావాలనుకున్నప్పుడు తప్పనిసరిగా తలసీమియా స్క్రీనింగ్ టెస్ట్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ రవీందర్, డాక్టర్ అనిత, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% మహబూబాబాద్ సిబ్బంది, టీ హబ్, పాలియేటివ్ కేర్, డిఐఈసిస సిబ్బంది, టీ హబ్ మేనేజర్ అనురాధ, హెచ్ ఈ ఓ కేఎల్ఎన్ స్వామి, రామకృష్ణ, ఆరోగ్య విద్యా బోధకులు కేవి రాజు, హెల్త్ అసిస్టెంట్ లు లింగారెడ్డి, సత్యనారాయణ, సూపర్వైజర్ నాగ బ్రమ్మాచారి , ల్యాబ్ టెక్నీషియన్లు,ఏఎన్ఎంలు ,ఆశాలు, ఫిజియో థెరపిస్ట్ లు, డిఐఈసిగ మేనేజర్ విజ్ఞేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో వేగంగా ధాన్యం రవాణా, కొనుగోళ్లు

- కేంద్రాల నుండి ఖరీదు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలింపు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 8:** ధాన్యం తరలించడం కోసం ప్రత్యేక అధికారులుగా మరిపెడ క్లస్టర్ సర్కిల్ డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, తొర్రూరు క్లస్టర్ కు డీఎస్ఓ ప్రేమ్ కుమార్, మహబూబాబాద్ క్లస్టర్ కు మనోజ్, కేసముద్రం క్లస్టర్ కు రమేష్ లకు నియమించి ధాన్యం రవాణా చేయుటకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, ప్రత్యేక పర్యవేక్షణలో నిత్యం ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం టెలికాన్ఫరెన్స్ లు సమీక్షలు నిర్వహిస్తూ ధాన్యాన్ని వెంట వెంటనే తరలించడం కోసం సిబ్బందిని కాంట్రాక్టర్స్ ని హమాలీలను సమన్వయ పరుస్తూ ధాన్యాన్ని తరలిస్తున్నారు,డిమాండ్కు అనుగుణంగా ముందస్తుగా లారీలను సిద్ధం చేసి రెడీగా ఉన్నారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి ధాన్యం కొనుగోళ్ల, రవాణా విషయంలో నిత్యం తనిఖీలు పర్యవేక్షణలు చేస్తూ కేంద్రాల నిర్వహకులను సిబ్బందిని హమాలీలను అటు రైతులకు సూచనలు చేస్తూ ఉన్నారు.ఈ రోజు ఉదయం నుండి కేంద్రాల నుండి మరింత వేగంగా రైస్ మిల్లులకు ధాన్యం వెళుతుంది. అన్లోడ్ చేసిన వెంటనే మళ్ళీ లారీలను సంబంధిత అవసరాలు ఉన్న కేంద్రాలకు పంపడం జరుగుతుంది.ఈ ప్రక్రియ నిరంతరం పర్యవేక్షణ చేయడం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు,ఈ రోజు ఉదయం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, కేసముద్రం మండలం లోనీ తాళ్లపూసపల్లి, కోరుకొండపల్లి, కల్వల , మహమూద్ పట్నం, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, రవాణా చేస్తూన్న ప్రక్రియను స్వయంగా పరిశీలించారు,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రవాణా చేయు సందర్భాలలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు,జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిత్యం ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు,




## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి,ఆశీర్వదించిన జిల్లెల చిన్నారెడ్డి



**తొలి అక్షరం/వనపర్తి :** సాకల్ పల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య కూతురు వివాహం గోపాల్ పేట్ పద్మావతి ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. వివాహానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శు భాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు.

## పలు వివాహాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**తొలి అక్షరం/వనపర్తి:** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కొత్తకోట మండల కేంద్రంలోని బి పి ఆర్ గార్డెన్ లో నిర్వహించిన వెల్టూరు గ్రామానికి చెందిన మూలమల్ల బీరన్న కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయి గార్డెన్స్ లో నిర్వహించిన రాజేష్ కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వద్దకు వెళ్లను ఆశీర్వదించారు.వనపర్తి పట్టణం ఆర్ జి గార్డెన్స్ లో నిర్వహించిన నాకన్నా యాదవ్ కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.వనపర్తి పట్టణంలోని శ్రీనివాస పద్మావతి గార్డెన్స్ లో నిర్వహించిన ఏర్పుల బాలస్వామి యాదవ్ కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ జడ్పీటీసీ వెంకటయ్య యాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన జిల్లెల చిన్నారెడ్డి



**తొలి అక్షరం/వనపర్తి:** పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామ మాజీ ఉప సర్పంచ్ శివరాజ్ తల్లి మహాదేవమ్మ మరణించిన విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఇంటి పెద్ద ను కోల్పోయిన బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు మద్దిగట్ల మాజీ సర్పంచ్ చెన్నకేశవులు,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, పెద్దమందడి మండల్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు వెంకటేష్ సాగర్ ,సీనియర్ నాయకులు కాస్మల్లి, కేశవులు , రమేష్ ,పెద్ద వెంకటన్న, మన్యం, అంజి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న బాల్య మిత్రులు

**తొలి అక్షరం/పలిమెల : మే 08 :** మండలం పంకేన గగ్రామంలో పేద కుటుంబానికి చెందిన పాగే మధుకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. అతనికి భార్య ఒక నెల పాప, ఉంది మిత్రుని మరణ వార్త సమాచారాన్ని తెలుసుకున్న 2012 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన కొంతమంది స్నేహితులు వారి గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. తమ స్నేహితుని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధలో ఉన్న కుటుంబాన్ని ఓదారుస్తూ వారికి ఆర్థిక సహాయాన్ని చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. స్నేహితులు రత్నం లక్ష్మణ్, సాగర్, రజనీకాంత్, చంద్రశేఖర్, రాజేష్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.



# మే 20 సార్వత్రిక సమ్మెలో సామాజిక శక్తులు సమైక్యంగా పాల్గొనాలి

**● మనువాద కార్పొరేట్ విధానాలపై కార్మిక వర్గంతో కలిసి నడవాలి ● కెవిపిఎస్ గ్రామస్థాయి సమావేశంలో వక్తల పిలుపు**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 8:** మే 20 న జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సామాజిక శక్తులు సమైక్యంగా పాల్గొనాలని మనువాద కార్పొరేట్ విధానాలను అమలు చేస్తున్న ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ బేతోల్ గ్రామస్థాయి కేవీపీఎస్ ఆధ్వర్యంలో మే 20 సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా ఈ సమావేశానికి కెవిపిఎస్ సూదనబోయిన వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మున్సిపల్ పట్టణ అధ్యక్షులు గద్దపాటి సంతోష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులను కూడా రక్షణ కరువైందన్నారు.11 ఏళ్ల మనువాద బిజెపి విధానాలు అట్టడుగు పేదల జీవితాలను మరింతగా దుర్భరం చేశాయన్నారు .దేశంలో 200 మంది కోటీశ్వరులు ఆస్తులు దేశంలో 40 శాతం మంది ప్రజల ఆస్థితో సమానమైందన్నారు మరో వైపున 40కోట్ల మంది మన భారతీయులు దారిద్ర్యరేఖకు దిగువన వున్నారని చెప్పారు. బిజెపి విధానాలు కార్పొరేట్ దిగ్గజాలకు వరాలు కురిపిస్తూ కష్టజీవులపై భారాలు వేస్తుందన్నారు స్వాతంత్రం కంటే ముందు నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను బీజేపీ సర్కార్ రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందన్నారు రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్19 ప్రకారం సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు ,కనీస వేతనం పొందే హక్కులనుండి కార్మికులను దూరం చేస్తుందన్నారు తన మతోన్మాద కార్పొరేట్ విధానాలతో రాజ్యాంగ విరుద్ధంగా కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్ దిగ్గజాలకు దాచిపెడుతుందన్నారు అంబానీ ఆదాని లాంటి అపర కుబేరుల ప్రయోజనాలే దేశ ప్రయోజనాలుగా చూస్తుందన్నారు నూటికి 80శాతం మంది దళితులు గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో జాబు కార్డులు కలిగి ఉండి ఉపాధి కోసం రోజువారి పనికి వెళ్తున్నారని,దళితులకు ఆ ఉపాధికూడా లేకుండా చేయటానికి కేంద్ర బిజెపి సర్కార్ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు 80 కోట్ల మంది ప్రజలకు ఉపాధి నిచ్చే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో కేవలం 86వేలకోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిందన్నారుఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి సర్కార్ 11 ఏళ్ల కాలంలో 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా, ఉన్న ఉద్యోగాలను తొలగించిందన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ద్వారా సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందన్నారు 15% ఉన్న ప్రైవేటు రంగం నేడు 85 శాతానికి పెరిగితే 85% ఉన్న ప్రభుత్వ రంగం 15 శాతానికి దిగజార్చిందన్నారు ఫలితంగాఅట్టడుగు వర్గాలు రాజ్యాంగబద్ధంగా కల్పించబడ్డ రిజర్వేషన్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు లేకపోవడంతో అట్టడుగు వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలనే ఒక సామాజిక న్యాయ డిమాండ్ కోసం అట్టడుగు వర్గాలు ఐక్యం కావలసిన ఆవశ్యకత ఉందన్నారు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై 300 రేట్లు దౌర్జన్యాలు పెరిగాయని బిజెపి పాలిత రాష్ట్రాలలో ప్రత్యేకించి దళితులను టార్గెట్ చేసుకొని మూక దాడులు జరుగుతున్నాయని చెప్పారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించలేదన్నారు. 20 శాతం ఉన్న దళితులకు కేవలం ఐదు శాతం మాత్రమే బడ్జెట్లో నిధులు కేటాయించారని చెప్పారు. దేశవ్యాప్తంగా సుమారు 6 లక్షల బ్యాక్ లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్న ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు రాజ్యాంగాన్ని రక్షించుకోవడం. ప్రభుత్వ రంగ సంస్థలను, రిజర్వేషన్లను కాపాడుకుంటూనే ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు ఆ వెలుగులో కార్మిక సంఘాలు తలపెట్టిన జాతీయస్థాయి సార్వత్రిక సమ్మెలో సామాజిక శక్తులుగా సమైక్యంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్ బాబా, గుండెల వెంకటేష్, యాకూబ్, రమేష్ దూలూరి సందీప్, షేక్ సర్వర్, షబ్బీర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.దుడ్డేల రామ్మూర్తి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మహబూబాబాద్ సెల్ నెంబర్ 9949425758

## పల్లెర్లలో ఘనంగా మాజీ డిసిసిబి చేర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు(ఎం) మండలంపల్లెర్ల గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి,టిస్కాబ్ వైస్ చేర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కెఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పల్లెర్ల మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ సమక్షంలో కేకు కట్ చేసి స్వీట్లు,అరటిపండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు లక్ష్మి రామలక్ష్మయ్య,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు నిమ్మరెడ్డి నరేందర్ రెడ్డి,లోడి రాజేందర్ గౌడ్, సోలిపురం వెంకట్ రెడ్డి, సురేందర్ ,నాగయ్య, శ్రీను, నర్సిరెడ్డి,మహేష్,స్వామి,ముత్తయ్య,అర్జున్,ప్రసాద్,ప్రసన్న,మత్స్యగిరీ, నవీన్ రెడ్డి, నరసయ్య, యూత్ విద్యార్థి నాయకులు యాట మల్లేష్, డి మల్లేష్, నవీన్, శశి,ఉదయ్,మధు,విరాబాబు,అజయ్ ,హరికృష్ణ,మహేష్,సందిప్, భాను,సుశాంత్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## భారత ఆర్మీ ఆపరేషన్ సింధూర్ విజయానికి మద్దతుగా బిజెపి సంఘీభావ ర్యాలీ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మైలార్ గూడెం బిజెపి జిల్లా కార్యదర్శి కాదురి అచ్చయ్య ఆధ్వర్యంలో గురువారం రోజున భారత ఆర్మీ ఆపరేషన్ సింధూర్ విజయానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు కదూరి ప్రమోద్ కుమార్, అనంతల శ్రీనివాస్ రెడ్డి, గోపాల బిక్షపతి, గోపాల నరసింహ, కాదూరి కృష్ణ గౌడ్, అనంతల ప్రభాకర్ రెడ్డి, రాజు, దయ్యాల మల్లేష్, గోపాల వెంకటేష్,ఇతర ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.



## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/చౌదరిగూడ, మే 08:** రంగారెడ్డి జిల్లా,చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొని గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతతత్వ శక్తులు రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అవమానించేలా వ్యాఖ్యలు చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మూలంగా సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రతి పౌరుడు ఉన్నత స్థానానికి ఎదిగేందుకు అవకాశాలు కల్పించబడ్డాయి అని తెలిపారు. అందరికీ రాజ్యాంగ పరిరక్షణ నినాదం కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటి చెప్పడానికే దేశవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రావిర్యాల గ్రామంలో ఇప్పటికే 47 లక్షల నిధులను మంజూరి చేసి పనులు పూర్తి చేశామని తెలిపారు. దశల వారీగా అందరూ అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు, కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, నందిగామ మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు, మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, అగ్గనూరు విశ్వం, కొంకళ్ళ చెన్నయ్య, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, కొమ్ము కృష్ణ, అందే మోహన్, ముబారక్ అలీ ఖాన్ , సీతారాం, తుపాకుల శేఖర్, మాజీ సర్పంచులు నర్సప్ప గూడ కృష్ణ, నర్సింహులు, స్థానిక నాయకులు నీలయ్య, శివ కుమార్, జంగయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 08:** నేడు డా" బీ. ఆర్ అంబేద్కర్ సచివాలయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ రాష్ట రవాణా మరియు బీసీ సంక్షేమం శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి జన్మ దిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లేడ్ - చౌదరిగూడ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నేత కే. కే. కృష్ణ పాల్గొన్నారు.

## నా మహాభారతంలో నేనే కృష్ణుడిని మనసులో మాట వెల్లడించిన అమీర్ ఖాన్



మహాభారంతం కల నెరవేర్చే క్రమంలో బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ ఒక్కో విషయం వెల్లడిస్తున్నాడు.అతిపెద్ద పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన మహాభారతంపై ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్ తన డ్రీమ్ అని అమీర్ ఖాన్ ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. ఇక తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి మరోసారి స్పందించారు అమీర్ ఖాన్. 'ఈ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇందులో నాకు కృష్ణుడి పాత్ర చేయాలని ఉంది. ఆ పాత్ర నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పాత్రలో ఇన్ని రకాల వేరియేషన్స్ ఉంటాయా అనిపించేలా ఉంటుంది కృష్ణుడి పాత్ర. ఆ పాత్రలో నటించడం చాలా కష్టం. అందులో ఉండే అన్ని షేడ్స్ విభిన్నంగా ఉంటాయి. అందుకే ఆ పాత్ర చేయాలని ఉందని తెలిపారు. ఈ మహాభారతంను ఒక మూవీలో చూపించలేం. దాన్ని కొన్ని భాగాలుగా చూపించొచ్చు. ఆ మూవీ స్క్రిప్ట్ కోసమే కొన్నేళ్ల టైమ్ పడుతుంది. త్వరలోనే అది నెరవేరుతుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం సినిమాల పరంగా కొంత స్పీడ్ తగ్గింది. కానీ నా సినిమాల కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని తీసుకుంటున్నాను. నా సినిమాల్లో నేను లాభాల్లో షేర్ తీసుకుంటాను. హిట్ అయితే మాత్రమే ఈ షేర్ తీసుకుంటా. ఒకవేళ ఫ్లాప్ అయితే ఒక్క రూపాయి కూడా తీసుకోను. ఎందుకంటే సినిమా నష్టాల్లో కూడా నేను బాధ్యత తీసుకోవాలి అనుకుంటాను' అంటూ చెప్పుకొచ్చాడు అమీర్ ఖాన్. మొత్తంగా మహాభారతం ఎలా తీస్తారన్న ఆసక్తి నెలకొంది.

## హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తి




### - జూన్ 12న విడుదలకు డేట్ ఫిక్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి బిగ్ అప్‌డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఫైనల్‌గా కంప్లీట్ అయిపోయింది. ఎన్నో అవాంతరాల తర్వాత ఈ మూవీ రిలీజ్ డేట్ గురించి క్లారిటీ– వచ్చేసింది. మొదట మే 9 అని అధికారికంగా అనౌన్స్ చేసినా, షూటింగ్ జస్ట్ రెండు మూడు రోజుల క్రితమే ముగిసింది కాబట్టి, అంత తొందరగా రిలీజ్ చేయడం కాస్త కష్టమే. ఇప్పుడు తాజా బజ్ ఏంటంటే, ఈ సినిమా జూన్ 12న థియేటర్స్‌లో సందడి చేయబోతోంది! ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ లీడింగ్ టికెట్ సెల్లింగ్ ఎ÷–లాట్‌ఫాం బుక్ మై షో జూన్ 12 డేట్‌తో 'కమింగ్ సూన్' అంటూ ఫైర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇప్పటికే హైప్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి దాదాపు నాలుగేళ్లు అవుతోంది. 2020లో అనౌన్స్ అయిన హరిహర వీరమల్లు షూటింగ్‌లో కోవిడ్ పాండమిక్, పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్‌మెంట్స్ వల్ల బోలెడు డిలేస్ ఫేస్ చేసింది. ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ– సీఎంగా బిజీగా ఉండటంతో షూటింగ్ కాస్త స్లో అయింది. అయినా, 2024 సెప్టెంబర్‌లో విజయవాడలో సెట్‌లో షూటింగ్ రీస్టార్ట్ అయ్యి, మే 6, 2025 నాటికి ఫైనల్‌గా ర్యాప్ అయిపోయింది. ఇప్పుడు పోస్ట్–ప్రొడక్షన్, ÷ఎఎ÷ృ, డబ్బింగ్ వర్క్ ఫుల్ స్పీడ్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్ –టైటిల్ రోల్‌లో వీరమల్లుగా కనిపించబోతున్నాడు. బాబీ డియోల్ మొగల్ బాద్‌షా ఔరంగజేబ్‌గా విలన్ రోల్‌లో కనిపిస్తారు. నిధి అగర్వాల్ లీడ్ హీరోయిన్‌గా, అనుపమ్ ఖేర్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి స్టార్ కాస్ట్ ఈ మూవీలో ఉన్నారు. డైరెక్షన్ క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ కాంబోలో జరిగింది. సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్ ఇచ్చారు, ఇప్పటికే 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' సాంగ్స్ రిలీజ్ అయి ట్రెడ్ అయ్యాయి.

## ఇట్స్ న్యూ బిగినింగ్.. సమంత ఆసక్తికర పోస్ట్



ఏమాయ చేసావేతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సమంత ఆ సినిమా సూపర్ హిట్ తో బ్యాక్ టు– బ్యాక్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ దశలోనే అక్కినేని వారి వారసుడు నాగచైతన్య తో ప్రేమాయణం, పెళ్లి.. విడాకులు ఇలా అన్ని చకచకా జరిగిపోయాయి. చైతు నుండి విడాకులు తీసుకున్నాక టాలీవుడ్‌కు దూరంగా ఉంటూ వస్తోంది సమంత. అదే టైమ్ లో బాలీవుడ్ లో ఫ్యామిలీ మెన్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఈ సిరిస్ తో ప్రశంసలతో పాటు– ఆ సిరిస్ దర్శకులలో ఒకరైన రాజ్ నిడమోరుతో ప్రేమలో పడిందనే ఆరోపణలు ఎదుర్కొంది సమంతా. రాజ్.. సమంతలు రిలేషన్ లో ఉన్నారనే టాక్ నడిచింది. ఓ వైపు సామ్ మొదటి భర్త నాగ చైతన్య మరో పెళ్లి చేసుకోవడంతో సమంత కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుందని వార్తలు హల్ చల్ చేసాయి. కానీ అవన్నీ గాసిప్ లాగే మిగిలాయి. కానీ ఇప్పుడు లేటె–స్ట్ గా సమంత ' ఇది చాలా కష్టమైన ప్రయాణం. కానీ ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇట్స్ న్యూ బిగినింగ్ ' అని పోస్ట్ చేస్తూ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత నిర్మించిన శుభం మే 9న విడుదల కానుంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించాడు. ఈయన డైరెక్ట్ చేసిన తొలిసినిమా 'సినిమా బండి' కి రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యహరించగా రెండవ సినిమాను సమంత నిర్మించడం కొసమెరుపు. ఇంతకీ సమంత చెప్పిన ఆ న్యూ బిగినింగ్ లోగుట్టు ఏమిటో వేచి చూడాల్సిందే.

## పాక్ నటుల వ్యాఖ్యలపై మండిపడ్డ సినీ వర్కర్స్





### - వారికి భారత్‌లో చోటు ఇవ్వొద్దని నిర్ణయం

భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై పాకిస్థానీ నటీనటులు ఫవాద్ ఖాన్, మహిరా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆల్ ఇండియా సినీ వర్కర్స్ అసోసియేషన్ ఖండించింది. వారిని తక్షణమే చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలని పిలుపునిచ్చింది. కళల పేరుతో ఇలాంటివారికి గుడ్డిగా మద్దతు ఇవ్వొద్దని చిత్ర పరిశ్రమను అసోసియేషన్ కోరింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. వారి కామెంట్స్ మన దేశాన్ని అగౌరవపరచేలా ఉండడం మాత్రమే కాదు.. ఉగ్రవాదం కారణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయకులను, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులను కూడా అవమానించేలా ఉన్నాయి. మన చిత్ర పరిశ్రమలో వర్క్ చేసే పాకిస్థానీ కళాకారులు, చిత్రనిర్మాతలపై పూర్తిగా బ్యాన్ విధించాలి. భారతీయులెవరూ వీరిని అభిమానించొద్దు. కళ పేరుతో ఇలాంటి కళాకారులకు గుడ్డిగా మద్దతు ఇవ్వడం జాతీయ గౌరవాన్ని అగౌరవ పరచడమేనని చిత్ర పరిశ్రమ అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశం కోసం ఐక్యంగా నిలబడదాం భారతీయ గాయనీ గాయకులు పాక్ సింగర్స్‌తో వేదికలను పంచుకోవద్దని సూచించింది. జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది.

## పిల్లలను కనడం... ఓ పెద్ద టాస్క్: దీపిక




బాలీవుడ్‌లో తమదైన నటతో స్టార్స్‌గా ఎదిగారు దీపికా పదుకుణె–రణ్‌వీర్ సింగ్. సినిమా పరిశ్రమలో ఈ జంట తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటికీ బాలీవుడ్ లో భారీ రెమ్యూనరేషన్ తీసుకునే టాప్ స్టార్లలో వీరిద్దరూ ఉంటారు. ఇక మూడుముళ్ల బంధంతో ఒక్క–టైన ఈ జంట తమ ఆరేళ్ల వైవాహిక బంధానికి ప్రతీకగా, ఈ ఏడాది సెప్టెంబర్ లో పండంటి ఆడబిడ్డని తమ జీవితంలోకి ఆహ్వానించారు. దీంతో ఈ బాలీవుడ్ లవ్లీ కపుల్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నా అంటూనే దీపికా తిరిగి తన కెరీర్ ను మొదలు పెట్టింది. ఒప్పుకున్న సినిమాలు కంప్లీట్ చేసే పనిలో పడింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ దీపిక రణ్ వీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. దీపిక మాట్లాడుతూ.. 'పెళ్లయిన కొత్తలో ఓ సారి పిల్లలను కనడం గురించి రణ్‌వీర్ తో మాట్లాడుతూ.. ఎప్పుడు ప్లాన్ చేద్దాం అని అడిగాను. దానికి ఆయన సమాధానం ఇస్తూ.. పిల్లలను కనడం ఇద్దరి నిర్ణయం అయినప్పటికీ.. మోయాల్సింది నువ్వు మాత్రమే. బేబీ నీ శరీరంలోనే పెరుగుతుంది. కాబట్టి నువ్వే నిర్ణయం తీసుకోవాలి. పిల్లలను కనగలను అని నీకు ఎప్పుడు అనిపిస్తే అప్పుడు ప్లాన్ చేద్దాం అన్నారు. ఆయన మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి' అని దీపికా చెప్పుకొచ్చింది.